కేపీహెచ్‌బీలో రాంగోపాల్ వర్మ సందడి



సినిమా షూటింగ్ కోసం వచ్చిన డైరెక్టర్ రాంగోపాల్ వర్మ

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీలో సోమవారం డైరెక్టర్ రాంగోపాల్ వర్మ సందడి చేశారు. టెంపుల్ బస్టాపు వద్ద ఉన్న వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో సినిమా షూటింగ్ చిత్రీకరణ జరిగింది. ముంబైలో పూల వ్యాపారం చేస్తున్నట్లు సెట్టింగ్ ఏర్పాటు చేశారు. అక్కడ ఏర్పాటు చేసిన సెట్టింగ్, సినిమా షూటింగ్ చూసేందుకు జనం ఎగబడ్డారు.

ప్రజావాణికి 18 ఫిర్యాదులు



ప్రజావాణిలో పాల్గొన్న జడ్సీ, ఇతర అధికారులు

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): ప్రజావాణిలో ఒకే అంశంపై పదేపదే వస్తున్న ఫిర్యాదులపై దృష్టిసారించాలని జడ్సీ అపూర్వ్ చౌహాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు సోమవారం జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో జడ్సీ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. మొత్తం 18 రాగా ఇంజనీరింగ్-9, టౌన్‌ప్లానింగ్-6, ఎలక్ట్రికల్-2, శానిటేషన్ గురించి ఒకటి చొప్పున ఫిర్యాదులు అందాయి. వెంటనే వాటి పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని జడ్సీ ఆదేశించారు.

కాంగ్రెస్ పార్టీలో యువతకు ప్రాధాన్యం



భారీ గజమాలతో బండి రమేష్‌ను సత్కరిస్తున్న కార్యకర్తలు

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీలో యువతకు తగిన ప్రాధాన్యత ఉంటుందని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. ఈ మేరకు సోమవారం కూకట్‌పల్లి నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు ఎండీ సలీం ఆధ్వర్యంలో మూసాపేట్‌లోని పార్టీ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పార్టీలో యువత వెన్నెముకలాంటి వారని, బాగా పనిచేసే వారికి తగిన ప్రాధాన్యత ఇస్తూ భవిష్యత్తులో మంచి పదవులు ఇస్తామన్నారు. ఎన్నిక ఏదైనా సరే గెలుపులో యువత కీలకపాత్ర పోషిస్తుందన్నారు. అంతకుముందు భారీ గజమాలతో బండి రమేష్‌ను సత్కరించారు.

రోడ్డు పనుల పరిశీలన




ప్రకాశ్‌నగర్‌లో రోడ్డు పనులను పరిశీలిస్తున్న కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణరావు

కూకట్‌పల్లి, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): నాణ్యత ప్రమాణాలు పాటించాలని రోడ్డు నిర్మాణంలో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణరావు అన్నారు. సోమవారం కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. రోడ్డు ఎత్తుపల్లాలు ఉన్నందున అటు వాహనదారులకు ఇబ్బందులు లేకుండా ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షంనీరు రోడ్డుపై నిల్వలేకుండా చూడాలన్నారు. ఇప్పటికే కూకట్‌పల్లిలో 90శాతం రోడ్డు పనులు పూర్తి అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఏఈ ప్రసన్న, వర్క్ఇన్‌స్పెక్టర్ సూర్య తదితరులు పాల్గొన్నారు.

'బీఆర్‌ఎస్ ప్రభుత్వంలోనే ఆలయాల అభివృద్ధి'

ఖేల్‌కాలనీ, జూన్ 30(ఆంధ్రజ్యోతి): ఆలయాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని పటాన్‌చెరు జిల్లా బీఆర్‌ఎస్ కో-ఆర్డినేటర్ వి.ఆదర్శ్‌రెడ్డి తెలిపారు. నియోజకవర్గం పరిధిలోని మందుమూల పోచమ్మతల్లి దేవాలయ అభివృద్ధి, బోనాల ఉత్సవాల కోసం మాజీ ప్రొటెం స్పీకర్ భూపాల్‌రెడ్డితో కలిసి 75వేల రూపాయల విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. సంప్రదాయాలను గౌరవిస్తూ ఆలయాల అభివృద్ధికి బీఆర్‌ఎస్ చేసిన కృషితోనే నేడు తెలంగాణలో ఆలయాలకు పూర్వవైభవం వచ్చిందన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య యాదవ్, బీఆర్‌ఎస్ నాయకులు జగన్నాధరెడ్డి, పరమేష్ యాదవ్, నర్సింగ్, కుమార్, అప్పల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఆపద్బాంధవులు.. ప్రాణదాతలు



కూకట్‌పల్లి, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): వైద్యో నారాయణో హరి అంటారు పెద్దలు.. ప్రస్తుత పరిస్థితుల్లో ఆహారం, జంక్‌ఫుడ్, వాతావరణ మార్పులతో కొత్త కొత్త రోగాలు పుట్టుకువస్తున్నాయి. తమ దగ్గరకు వచ్చే వారి ప్రాణాలు కాపాడటమే లక్ష్యంగా వైద్యసేవలు అందిస్తూ పలువురి మన్ననలు పొందుతున్నారు వైద్యులు. మంగళవారం జాతీయ డాక్టర్స్‌డే పురస్కరించుకుని ప్రత్యేక కథనం..

యువ వైద్యులకు మార్గదర్శి డా.ముఖర్జీ



పల్స్ హార్ట్ చారిటబుల్ వ్యవస్థాపకుడు.. సీనియర్ ఇంటర్ నేషనల్ కార్డియాలజిస్ట్ ఎం.ఎస్.ఎస్ ముఖర్జీ ఎంతో మంది యువ డాక్టర్లకు మార్గదర్శి. నిమ్స్, యశోదలో తన ప్రస్థానం ప్రారంభించారు. యాంజియోప్లాస్ట్.. వాల్వ్ విధానంలో యువవైద్యులకు మార్గదర్శిగా నిలిచారు.

ఉత్తమ అధికారిగా డా.శ్రీదేవికి అవార్డులు



టీబీ కంట్రోల్ మేడ్చల్ జిల్లా అధికారి డాక్టర్ శ్రీదేవి, ప్రస్తుతం టీబీ కంట్రోల్ జిల్లా అధికారిణిగా సేవలు అందిస్తూ వైద్యసేవలో 24 ఏళ్లుగా పనిచేశారు. 18 ఏళ్లు ప్రభుత్వ ఆస్పత్రులలో వైద్యం అందిస్తూ సంగారెడ్డి, రంగారెడ్డి జిల్లాల్లో ఆమె పనిచేశారు. అనంతరం ప్రమోషన్‌లో భాగంగా అడ్మినిస్ట్రేషన్‌లో ఆరేళ్లుగా పనిచేస్తూ ఎన్నో అవార్డులు, రివార్డులు అందుకున్నారు. సిద్దిపేటలో పనిచేసే సమయంలో వెసెక్టమీ, కుటుంబ నియంత్రణలో నాటి వైద్యాశాఖ కమిషనర్ వాకాటి కరుణ చేతుల మీదుగా ఉత్తమ అధికారిగా రాష్ట్రస్థాయి అవార్డు అం దుకున్నారు. 2024 డిసెంబర్‌లో మేడ్చల్ టీబీ నియంత్రణ జిల్లా ఉత్తమ అధికారిగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చేతుల మీదుగా అవార్డు స్వీకరించారు.

బుధ, శనివారాల్లో 90కి పైగా ఓపీసేవలు



మూసాపేట పీహెచ్‌సీలో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నాం. బుధ శని వారాలలో 90కి పైగా ఓపీ సేవలు అందిస్తున్నాం. ప్రతిరోజు కుక్కకాటుకు గురైన వారికి వ్యాక్సిన్‌లు అందిస్తున్నాం. సీజనల్ వ్యాధులు ప్రారంభమైనందున సుమారు 50వేల మందికి ఇంటింటికి వెళ్లి డయేరియా నివారణకు మందులు అందిస్తున్నాం. ప్రసూతి సమయంలో గర్భిణులను బాలానగర్ లేదా ఎస్ఆర్‌నగర్ ఆస్పత్రులకు పంపిస్తున్నాం.

- డా.మౌనిక, మూసాపేట పీహెచ్‌సీ

కోవిడ్ సమయంలో సేవలు మరువలేనివి



కోవిడ్ సమయంలో అందించిన సేవలు మరువలేనివి. ఆరేళ్లుగా వైద్య సేవలు అందిస్తున్నా. ప్రస్తుతం కూకట్‌పల్లి వైద్యాధికారిగా కొనసాగుతున్నా. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తా.

డాక్టర్ మమత, కూకట్‌పల్లి, పీహెచ్‌సీ

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 30(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 27, వంకాయ 28, బెండ 55, పచ్చి మిర్చి 35, బజ్జి మిర్చి 25, కాకర45, బీర38, క్యాబేజీ 18, బీన్స్ 85, క్యారెట్ 40, గోబి పువ్వు 30, దొండ35, చిక్కుడు 55, గోరు చిక్కుడు 40, బీట్‌రూట్ 28, క్యాప్సికం 61, ఆలుగడ్డ 25, కీర 28, దోస 18, సొరకాయ 15, పొట్లకాయ 23, కంద 55, ఉల్లిపొరక 45, ఉల్లిగడ్డ 26, మామిడి 15-20, అరటికాయ 10-11, చామగడ్డ 28, ముల్లంగి 4-5, నిమ్మకాయలు 16-20, మునగ 6-8, పచ్చిబఠాణి 40, బొప్పాయి40,పుట్టగొడుగులు40, ఎండుమిర్చి 160, అల్లం80, వెల్లుల్లి140, చింతపండు 160, పండు మిర్చి 80, ఉసిరి 80, కరివేపాకు60 పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

కూకట్‌పల్లి నుంచి ఆర్టీసీ టూర్ ప్యాకేజ్

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 30(ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ కూకట్‌పల్లి డిపో నుంచి ఆధ్యాత్మిక కేంద్రాలకు ఒక రోజు టూర్ ప్యాకేజీ అందుబాటులోకి తెచ్చామని డీఎం హరి ఓ ప్రకటనలో తెలిపారు. ముచ్చింతల్ సమతామూర్తి, కొత్తూరు పద్మనాభస్వామి, అమ్మపల్లి సీతారామస్వామి, శంషాబాద్ వెండికొండ సిద్ధిలింగేశ్వర స్వామి ఆలయాలు ఒకేరోజు దర్శించుకొని రాత్రికి తిరిగి వచ్చేలా టూర్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. జూలై 5న కేపీహెచ్‌బీ నుంచి ఉదయం 8 గంటలకు బస్ బయలుదేరుతుందన్నారు. పెద్దలకు రూ.500, పిల్లలకు రూ.300 టికెట్ ధరలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ నెల 27వ తేదీ నుంచి ఆధ్యాత్మిక టూర్ ప్రారంభమవుతుందన్నారు. మరిన్ని వివరాలకు 6301400074, 9177155057లో సంప్రదించవచ్చన్నారు.

శాంతి చర్చల కమిటీకి పార్టీలతో సంబంధం లేదు

జస్టిస్ చంద్రకుమార్ ప్రకటన

హైదరాబాద్ సిటీ, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): నక్సలైట్లు తక్షణమే హింసను ఆపేసి లొంగిపోవాలంటూ నిజామాబాద్ సభలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మళ్లీ పాత పాటే పాడారని శాంతిచర్చల కమిటీ అధ్యక్షుడు జస్టిస్ చంద్రకుమార్ ఆక్షేపించారు. చర్చలు జరపాలని మావోయిస్టులు సూచిస్తున్నా ప్రభుత్వమే స్పందించడం లేదని విమర్శించారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ నక్సలైట్లతో ప్రభుత్వం చర్చలు జరపాలని సూచించారు. మావోయిస్టులు కాల్పుల విరమణను పాటిస్తామంటే హింసను వీడతామని చెప్పినట్లే కదా! అని తెలిపారు. చర్చలు లేకుండానే, లొంగిపోవాలనే ప్రభుత్వాల వైఖరిని మావోయిస్టు నాయకులు సమ్మతించలేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా మోదీ ప్రభుత్వం మానవత్వంతో ఆలోచించి మావోయిస్టు పార్టీతో చర్చల దిశగా అడుగులు వేయాలని డిమాండ్ చేశారు. నక్సలైట్లకు మద్దతు పలుకుతున్న వారు బాధిత కుటుంబాల పరిస్థితి గురించి కూడా ఆలోచించాలని అమిత్‌షా చేసిన హితవుపైనా చంద్రకుమార్ స్పందించారు. శాంతి చర్చల కమిటీకి ఏ రాజకీయ పార్టీతోనూ సంబంధంలేదని స్పష్టం చేశారు. ఆదివాసీ ప్రాంతాలలో శాశ్వత శాంతి నెలకొనాలన్నదే ఉద్దేశమని తెలిపారు. భవిష్యత్తులో ప్రాణనష్టం తలెత్తకుండా ఉండడానికి శాంతి చర్చలమార్గమే ఏకైక పరిష్కారమని శాంతి చర్చల కమిటీ కార్యనిర్వాహకులు కందిమళ్ల ప్రతాపరెడ్డి, ప్రొఫెసర్ అన్వర్‌ఖాన్ సూచించారు.

స్తంభాన్ని ఢీకొట్టిన కారు.. ఒకరి మృతి

- మరో ఇద్దరికి గాయాలు



ప్రమాదంలో దెబ్బతిన్న కారు

కూకట్‌పల్లి, జూన్ 30(ఆంధ్రజ్యోతి): అతి వేగంతో వచ్చిన కారు బాలానగర్ ఉషాకంపెనీ ఎదురుగా ఉన్న స్తంభాన్ని ఢీకొట్టడంతో వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్‌హెచ్‌వో నరసింహరాజు తెలిపిన వివరాల ప్రకారం.. బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం ముగ్గురు యువకులు కారులో ప్రయాణిస్తున్నారు ఉషా ఫ్యాన్ కంపెనీ ఎదురుగా స్తంభానికి అతివేగంగా కారు ఢీకొట్టడంతో కారు నడిపుతున్న మస్తాన్(19) అక్కడికక్కడే మృతిచెందాడు. కారులో ఉన్న మరో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. వారిని చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టమ్‌కు తరలించించారు. మృతుడి కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

దక్షిణమధ్యరైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్ ఉద్యోగ విరమణ



జీఎంకు జ్ఞాపికను బహూకరిస్తున్న దక్షిణమధ్య రైల్వే ఉన్నతాధికారులు

హైదరాబాద్ సిటీ, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌గా సుదీర్ఘకాలం పాటు పనిచేసిన అరుణ్ కుమార్‌జైన్ సోమవారం ఉద్యోగ విరమణ చేశారు. ఆయనకు ఉన్నతాధికారులు, ఉద్యోగులు ర్యాలీ నిర్వహించి ఘనంగా వీడ్కోలు పలికారు. 2022లో దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్‌గా అరుణ్ కుమార్ జైన్ బాధ్యతలు స్వీకరించారు. రైల్ నిలయంలో జరిగిన వీడ్కోలు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తన హయాంలో దక్షిణ మధ్య రైల్వే అనేక గొప్ప విజయాలు సాధించడానికి అవిశ్రాంతంగా కృషిచేసిన అధికారులు, ఉద్యోగులను ప్రశంసించారు. అంతకు ముందు మౌలాలిలోని ఆర్‌పీఎఫ్ శిక్షణ కేంద్రంలో ఆయనకు గౌరవ, కృతజ్ఞతా చిహ్నంగా ప్రత్యేక వీడ్కోలు పరేడ్ నిర్వహించారు. అరుణ్‌కుమార్ జైన్ స్థానంలో సౌత్‌కోస్టల్ రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మాథుర్‌కు ఇన్‌చార్జ్ జీఎంగా బుధవారం బాధ్యతలు స్వీకరించనున్నారని అధికారులు తెలిపారు.

దోమల నివారణకు యాంటీ లార్వల్ ఆపరేషన్



హైదర్‌నగర్, జూన్ 30(ఆంధ్రజ్యోతి): వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని జీహెచ్‌ఎంసీ ఆదేశాలతో దోమల నివారణలో భాగంగా సోమవారం ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో డిప్యూటీ కమిషనర్ గంగాధర్ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి యాంటీ లార్వల్ ఆపరేషన్ బృందాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీసీ మాట్లాడుతూ.. ఇంటి పరిసరాల్లో ఎక్కువ రోజులు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. నీటి నిల్వలపై ఎప్పుడూ మూతలు పెట్టాలన్నారు. కార్యక్రమంలో ఎంటమాలజీ సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు.

స్వేచ్ఛ కుటుంబ సభ్యులపై వేధింపులు ఆపాలి

- ఇబ్బందికరంగా కొన్ని మీడియా సంస్థల తీరు
- మీడియాతో కలెక్టివ్ ఆఫ్ విమెన్ జర్నలిస్ట్స్

పంజాగుట్ట, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): ఇటీవల మృతి చెందిన టీవీ యాంకర్ స్వేచ్ఛ కుటుంబ సభ్యులపై వేధింపులు ఆపాలని, దోషులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టివ్ ఆఫ్ వుమెన్ జర్నలిస్ట్స్ డిమాండ్ చేశారు. స్వేచ్ఛ మైనర్ కుమార్తెను చూపించే వీడియోలు, థంబ్‌నెయిల్‌లను వెంటనే తొలగించాలని కోరారు. కేసు దర్యాప్తు చేసే పోలీస్ అధికారులే లీకేజీలు ఇస్తున్నారని, ప్రెస్‌మీట్ పెట్టి మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మహిళా జర్నలిస్టులు సి.వనజ, కట్ట కవిత, వై.కృష్ణ జ్యోతి, సలీమా, రాజేశ్వరి, పద్మ, భూమిక సత్యవతి తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా మీడియా సంస్థల యాజమాన్యాలు, ఎడిటర్లకు రాసిన బహిరంగ లేఖను వారు విడుదల చేశారు. చట్టపరమైన అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోకుండా కొన్ని మీడియా సంస్థలు చేస్తున్న హడావిడిని యావత్ సమాజం ఈసడించుకుంటుందన్నారు. బాధలో ఉన్న స్వేచ్ఛ కుటుంబ సభ్యులను మరింతగా ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. ఈ విషయమై ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, ఎడిటర్స్‌గిల్డ్‌కు లేఖ రాస్తామన్నారు.

పూర్ణచందర్‌ను కస్టడీకి ఇవ్వాలని పోలీసుల పిటిషన్

చిక్కడపల్లి, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): యాంకర్ స్వేచ్ఛ ఆత్మహత్య కేసులో అరెస్ట్ అయిన నిందితుడు పూర్ణచందర్‌ను ఐదు రోజులు కస్టడీకి ఇవ్వాలంటూ చిక్కడపల్లి పోలీసులు న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు.

ఎడారి దేశంలో జనసేన వీరమహిళ ఆపన్నహస్తం

- రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన హైదరాబాద్ యువతి
- మృత్యువు నుంచి బయటపడినా ఒంటరిగా మిగిలిన వైనం
- బాధితురాలికి అండగా విశాఖ మహిళ ఉష
- 2,200 కిలోమీటర్లు ప్రయాణించి ఇండియాకు పంపిన వైనం

(ఆంధ్రజ్యోతి గల్ఫ్ ప్రతినిధి)

ఆమె ఓ తెలుగు నర్సు. సేవే పరమావధిగా గల్ఫ్‌లోని బిషా అనే ఎడారి ప్రాంతంలో వేలాది మంది రోగులకు సేవలందిస్తోంది. అలాంటి ఆమె కొంతకాలం క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడింది. ప్రమాదం నుంచి మృత్యుంజయరాలిగా బయటపడినా.. పరాయిగడ్డపై ఆత్మీయులు కొరవడి ఏకాకిగా మిగిలింది. ఆ సమయంలో రియాద్‌లో ఉంటున్న జనసేన పార్టీ విశాఖపట్నానికి చెందిన ఓ వీర మహిళ తానున్నానంటూ బాధితురాలికి ఆపన్న హస్తం అందించింది. సౌదీలో 2,200కిలో మీటర్ల దూరం ప్రయాణం చేసి ఆమెను సోమవారం స్వదేశానికి పంపించింది. వివరాలివీ.. సౌదీ అరేబియాలోని బిషా అనే ఎడారి ప్రాంతంలో ఓ ఆస్పత్రిలో నర్సుగా పని చేస్తున్న హైదరాబాద్‌కు చెందిన 34 ఏళ్ల గిరిజన యువతి ఒకరు కొద్ది కాలం క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. మృత్యువు నుంచి బయటపడినా మెదడు, వెన్నుపూస, కాళ్లు, చేతులకు అనేక శస్త్రచికిత్సలు జరిగాయి. మెరుగైన వైద్య సదుపాయం అందించినా.. ఆమె ఇంకా పూర్తిగా కోలుకోలేదు. మానసికంగా కుంగిపోయి కన్నీరు మున్నీరవుతోంది. ఈ నేపథ్యంలో ఆమె దయనీయ పరిసితి తెలుసుకుని రియాద్‌లో ఉంటున్న విశాఖపట్నానికి చెందిన చెందిన జనసేన పార్టీ వీరమహిళ, సామాజిక కార్యకర్త దుగ్గారపు ఉష చలించిపోయారు. ఓవైపు తనకు ఆరోగ్యం బాగోలేకపోగా, మరోవైపు పిల్లలకు పరీక్షలు ఉన్నప్పటికీ.. వారిని ఇంట్లో ఒంటరిగా విడిచిపెట్టి బాధితురాలి కోసం ఆమె ఉన్న ఆస్పత్రికి అతికష్టమ్మీద వెళ్లారు. రియాద్ నుంచి 800 కిలోమీటర్ల దూరంలోని బిషాకు లోకల్ ఫ్లైట్‌లో వెళ్లి, బాధితురాలిని మరో 700 కిలోమీటర్ల దూరంలోని జెద్దాకు ఫ్లైట్‌లో తరలించారు. అక్కడి నుంచి అంతర్జాతీయ విమానంలో ఇండియాకు బాధితురాలిని పంపించి, తిరిగి మరో 700 కిలోమీటర్లు ప్రయాణించి రియాద్ చేరుకున్నారు. సమయానికి విమానాలు అందుబాటులో లేకపోగా, నాలుగైదు రోజులు శ్రమపడి మొత్తంగా రెండువేల కిలోమీటర్లకు పైగా ఏడారిలో ప్రయాణించారు. పార్టీ అధినేత పవన్ కల్యాణ్ స్ఫూర్తితో సేవలో తనకు అలసట కనిపించదని ఉష ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. బాధితురాలు త్వరగా కోలుకోవాలని, అప్పుడే తన శ్రమకు తగిన తృప్తి అని ఆమె చెప్పారు.

మాస్టర్ అథ్లెటిక్ అసోసియేషన్ పోటీల్లో సంగారెడ్డి క్రీడాకారుల సత్తా



ఖేల్‌కాలనీ, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): మేడ్చల్ మాస్టర్ అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెయింట్ మార్టిన్ ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహించిన ఓపెన్‌మీట్‌లో సంగారెడ్డి జిల్లా క్రీడాకారులు సత్తాచాటారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొంటూ విజయాలను సాధిస్తున్న సంగారెడ్డి అథ్లెటిక్ క్రీడాకారులు మరోసారి తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఓపెన్‌మీట్‌లో 45 మంది మాస్టర్ అథ్లెటిక్ క్రీడాకారులు పాల్గొని 64 మెడల్స్ సాధించి ప్రతిభను చాటారు. క్రీడలకు వయసుతో సంబంధం లేదని నిరూపిస్తూ, సమిష్టిగా పోటీపడితే క్రీడాకారులకు నిత్యం విజయాలు సాధిస్తారని నిరూపించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి, పతకాలను సాధించడం పట్ల సంగారెడ్డి మాస్టర్ అథ్లెటిక్ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులను అభినందించారు.

భారీ వర్షం.. జనం తంటాలు



గొడుగు వేసుకుని బైక్‌పై వెళ్తున్న ప్రయాణికుడు



ట్రాఫిక్‌లో ఇబ్బందులు పడుతున్న వాహనదారులు



వర్షంలో తడుస్తూనే తోపుడు బండిని తీసుకెళ్తున్న వ్యాపారి

కూకట్‌పల్లి నియోజకవర్గంలో సోమవారం రాత్రి భారీ వర్షం కురిసింది. లోతట్టు ప్రాంతాల్లో నీరు చేరడంతో పాటు రోడ్లపై నీరు నిలిచింది. దీంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

కేపీహెచ్‌బీకాలనీ, (ఆంధ్రజ్యోతి)



ప్రజావాణిలో ఫిర్యాదులను స్వీకరిస్తున్న ఉపకమిషనర్ మోహన్‌రెడ్డి

ప్రజావాణి ఫిర్యాదులను ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలి

చందానగర్, జూన్ 30(ఆంధ్రజ్యోతి): ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలని చందానగర్ సర్కిల్ ఉపకమిషనర్ పి.మోహన్ రెడ్డి అన్నారు. సర్కిల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి 4, టౌన్‌ప్లానింగ్ విభాగానికి ఒకటి చొప్పున ఫిర్యాదులు అందాయి. హుడాకాలనీలో వరదనీరు వెళ్లేందుకు వీలులేకుండా రోడ్డుపైనే నిలుస్తుందని, సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో ఏసీపీ నాగిరెడ్డి, శానిటేషన్ సూపర్‌వైజర్ శ్రీనివాస్, డీఈ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ప్రొ. కృష్ణమోహన్‌ను సన్మానిస్తున్న ప్రొఫెసర్లు

డిగ్రీ కాలేజ్ ప్రొఫెసర్‌కు ఉద్యోగ విరమణ సన్మానం

ఖైల్‌కాలనీ, జూన్ 30(ఆంధ్రజ్యోతి): రసాయన శాస్త్రంలో మూడు దశాబ్దాల పాటు వేలాదిమంది విద్యార్థులకు విద్యాబోధనలు చేసి సోమవారం పదవీ విరమణ చెందిన శేరిలింగంపల్లి ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రొఫెసర్ కృష్ణమోమన్‌ను విద్యార్థులు, ప్రొఫెసర్లు, కాలేజీ సిబ్బంది ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేస్తూ నిరంతరం విద్యార్థుల ఉన్నతికి చేసిన కృషిని సిబ్బంది కొనియాడారు. ప్రిన్సిపాల్ నిఖిత్ అంజుం, భిక్షపతి, డాక్టర్ పరహాత్ సజలీన్, డాక్టర్ వరలక్ష్మి, డాక్టర్ జానయ్య, డాక్టర్ సురేఖ, డాక్టర్ గోపాల్, డాక్టర్ మురళీకృష్ణ, డాక్టర్ సునీత, డాక్టర్ నరసింహా తదితరులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.



ఆలయ అభివృద్ధికి విరాళం అందజేస్తున్న ఆదర్శ్‌రెడ్డి

'బీఆర్‌ఎస్ ప్రభుత్వంలోనే ఆలయాల అభివృద్ధి'

ఖైల్‌కాలనీ, జూన్ 30(ఆంధ్రజ్యోతి): ఆలయాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని పటాన్‌చెరు జిల్లా బీఆర్‌ఎస్ కో-ఆర్డినేటర్ వి.ఆదర్శ్‌రెడ్డి తెలిపారు. నియోజకవర్గం పరిధిలోని మందుమూల పోచమ్మతల్లి దేవాలయ అభివృద్ధి, బోనాల ఉత్సవాల కోసం మాజీ ప్రొటెం స్పీకర్ భూపాల్‌రెడ్డితో కలిసి 75వేల రూపాయల విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. సంప్రదాయాలను గౌరవిస్తూ ఆలయాల అభివృద్ధికి బీఆర్‌ఎస్ చేసిన కృషితోనే నేడు తెలంగాణలో ఆలయాలకు పూర్వవైభవం వచ్చిందన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య యాదవ్, బీఆర్‌ఎస్ నాయకులు జగన్నాథరెడ్డి, పరమేష్ యాదవ్, నర్సింగ్, కుమార్, అప్పల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



కేశవనగర్ సర్వే నంబర్ 37లోని స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

ఇందిరమ్మ ఇళ్ల కోసం స్థల పరిశీలన

రాయదుర్గం, జూన్ 30(ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల కోసం జీహెచ్‌ఎంసీ ప్రాజెక్టు అధికారులు సోమవారం గచ్చిబౌలి కేశవనగర్ సర్వే నంబర్ 37లోని ప్రభుత్వ భూమిని పరిశీలించారు. సుమారు రెండు ఎకరాల స్థలాన్ని గుర్తించామని, దీనిపై త్వరలోనే ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్నట్లు అధికారులు తెలిపారు. స్థలం పరిశీలించిన వారిలో జీహెచ్‌ఎంసీ ప్రాజెక్టు ఆఫీసర్ నాగ మల్లేశ్వరి, జీహెచ్‌ఎంసీ హౌసింగ్ వెంకటేశ్వరరావు, టౌన్‌ప్లానింగ్ ఆఫీసర్ వెంకట రమణ, హౌసింగ్ రంగారెడ్డి జిల్లా ఏఈ లావణ్య, అధికారులు శ్రీకాంత్ ఉన్నారు.

గురుకుల పాఠశాలలో అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

హైదర్‌నగర్, జూన్ 30(ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్‌లోని తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాలలో మిగిలిన సీట్ల భర్తీకి విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. సంబంధిత వివరాలను ప్రధానోపాధ్యాయులు చంద్ర ఓ ప్రకటనలో తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికి పలు కేటగిరీలలో 5వ తరగతిలో 16, ఆరవ తరగతిలో 14, ఏడవ తరగతిలో 4, 8వ తరగతిలో ఏడు ఖాళీలు ఉన్నట్లు ఆయన తెలిపారు. నాన్ మైనార్టీ సీట్లు పరిమితంగా ఉన్నాయని, మైనార్టీ విద్యార్థుల కోసం లక్కీ డ్రా తీయనున్నట్లు తెలిపారు. మైనార్టీ విద్యార్థులకు నేరుగా సీట్ల కేటాయింపు జరుగుతుందని వెల్లడించారు. మరింత సమాచారం కోసం 7331170805, 8790319753లో సంప్రదించవచ్చని తెలిపారు.

స్వేచ్ఛ కుటుంబ సభ్యులపై వేధింపులు ఆపాలి

- ఇబ్బందికరంగా కొన్ని మీడియా సంస్థల తీరు
- మీడియాతో కలెక్టివ్ ఆఫ్ విమెన్ జర్నలిస్ట్స్

పంజాగుట్ట, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): ఇటీవల మృతి చెందిన టీవీ యాంకర్ స్వేచ్ఛ కుటుంబ సభ్యులపై వేధింపులు ఆపాలని, దోషులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టివ్ ఆఫ్ వుమెన్ జర్నలిస్ట్స్ డిమాండ్ చేశారు. స్వేచ్ఛ మైనర్ కుమార్తెను చూపించే వీడియోలు, థంబ్‌నెయిల్‌లను వెంటనే తొలగించాలని కోరారు. కేసు దర్యాప్తు చేసే పోలీస్ అధికారులే లీకేజీలు ఇస్తున్నారని, ప్రెస్‌మీట్ పెట్టి మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మహిళా జర్నలిస్టులు సి.వనజ, కట్ట కవిత, వై.కృష్ణ జ్యోతి, సలీమా, రాజేశ్వరి, పద్మ, భూమిక సత్యవతి తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా మీడియా సంస్థల యాజమాన్యాలు, ఎడిటర్లకు రాసిన బహిరంగ లేఖను వారు విడుదల చేశారు. చట్టపరమైన అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోకుండా కొన్ని మీడియా సంస్థలు చేస్తున్న హడావిడిని యావత్ సమాజం ఈసడించుకుంటుందన్నారు. బాధలో ఉన్న స్వేచ్ఛ కుటుంబ సభ్యులను మరింతగా ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. ఈ విషయమై ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, ఎడిటర్స్‌గిల్డ్‌కు లేఖ రాస్తామన్నారు.

పూర్ణచందర్‌ను కస్టడీకి ఇవ్వాలని పోలీసుల పిటిషన్

చిక్కడపల్లి, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): యాంకర్ స్వేచ్ఛ ఆత్మహత్య కేసులో అరెస్ట్ అయిన నిందితుడు పూర్ణచందర్‌ను ఐదు రోజులు కస్టడీకి ఇవ్వాలంటూ చిక్కడపల్లి పోలీసులు న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు.

వ్యాధుల కాలం.. పొంచి ఉన్న ప్రమాదం

- దోమల విజృంభణతో మలేరియా, డెంగీ సోకే ప్రమాదం
- తాగునీరు కలుషితమైతే మరిన్ని రోగాలు
- ఇప్పటికే కాలనీలు, బస్తీల్లో ప్రారంభమైన దోమల బెడద
- పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రత ఉండాలంటున్న వైద్యులు



30ఎస్ఎల్‌పిపి23- ఓ వీధిలో పేరుకుపోయిన చెత్త

ఖైల్‌కాలనీ, జూన్ 30(ఆంధ్రజ్యోతి): వర్షాకాలంలో అంటువ్యాధులు, చర్మ వ్యాధులు సోకే ప్రమాదం పొంచి ఉంది. తాగునీటి కలుషితం, మురుగునీరు నిలిచిపోవడం, పారిశుధ్యం మెరుగ్గా లేని ప్రాంతాల్లో దోమలు, సూక్ష్మక్రిములు వృద్ధి చెంది వ్యాధులకు కారకాలుగా మారతాయి. దీంతో విషజ్వరాలు, వాంతులు, చర్మ వ్యాధులు వంటి అనారోగ్య సమస్యల బారిన పడే ప్రమాదముంది. ప్రస్తుతం అడపాదడపా వర్షాలు కురుస్తున్నప్పటికీ రానున్న కాలంలో వర్షాలు పెరగనున్నాయి. మరోపక్క పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారడంతో ఎక్కడ చూసినా చెత్తకుప్పలు కనిపిస్తున్నాయి. ప్రధాన నాలాల్లో పూడిక తీయకపోవడం, రహదారులు, కాలనీలు, బస్తీల్లో వర్షపునీరు నిలవకుండా చేసేందుకు అవసరమైన చర్యలు ప్రారంభించకపోవడంతో రానున్న రోజుల్లో ప్రజలు అనారోగ్యం బారినపడే ప్రమాదం ఉంది. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఎక్కడ చూసినా మురుగునీరు చేరి అపరిశుభ్రంగా కనిపిస్తుంది. చెత్త పేరుకుపోయి దోమలకు ఆవాసంగా మారాయి. ఇప్పటికే పలు కాలనీల్లో దోమల బెడద ప్రారంభమైంది. ఇలాంటి తరుణంలో ప్రతీ ఒక్కరు వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించడంతో పాటు జ్వరం, ఇతర అనారోగ్య సమస్యలు వస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే డాక్టర్లను సంప్రదించాలని వైద్యులు సూచిస్తున్నారు.

సీజన్ మార్పుతో వైరల్ జ్వరాలు..

సీజన్ మార్పుతో పెరిగే సూక్ష్మక్రిముల వల్ల వైరల్ జ్వరాలు వ్యాప్తి చెందుతాయి. గాలి, నీటి ద్వారా మానవ శరీరంలోకి సూక్ష్మక్రిములు ప్రవేశిస్తాయి. వైరస్ రకాన్ని బట్టి జ్వరం ఉంటుంది.జ్వరం మాత్రమే కాకుండా కొందరికి దగ్గు, ఒళ్లు నొప్పులు, గొంతు నొప్పి, దురదలు ఉంటాయి. వైరల్ జ్వరం వారం రోజుల వరకు ఉంటుండడంతో అందుకు తగ్గట్లుగా జాగ్రత్తలు, వైద్యుల సూచనలు పాటిస్తూ ఉండాలి.

వ్యాధుల లక్షణాలు ఇలా..

తీవ్రమైన జ్వరం, కీళ్ల నొప్పులు చికెన్ గున్యా లక్షణాలు. ఈ జ్వరం దోమకాటు వల్ల వస్తుంది. చికెన్ గున్యా సోకితే మొదటి రెండు మూడు రోజులు జ్వరం ఎక్కువగా ఉండి ఆ తర్వాత తగ్గుతుంది. తీవ్రమైన తలనొప్పి, వణుకుతో కూడిన అధిక జ్వరం మలేరియా లక్షణం. జ్వరం తగ్గి మళ్ళీ వస్తుంది. మలేరియా దోమ కాటుతో వ్యాప్తి చెందుతుంది. దోమకాల వల్ల దాని లోపల ఉన్న మలేరియా జెర్మ్స్ శరీరం లోపలికి ప్రవేశిస్తాయి. 14రోజుల తర్వాత అధిక జ్వరం వస్తుంది. ఈ దోమలు నిల్వఉన్న వర్షం నీటిలో వృద్ధి చెందుతాయి. ఈడిస్ ఈజిప్ట్ అనే దోమకాటుతో డెంగీ వ్యాప్తి చేందుతుంది. ఈ దోమ పగటిపూట కుడుతుంది. దోమ కుట్టినప్పుడు ఒళ్లంతా దద్దుర్లు కనిపిస్తాయి. వైరల్ జ్వరంలా అకస్మాత్తుగా వస్తుంది. తలనొప్పి, ఒళ్లు నొప్పులు, కీళ్ల నొప్పులతో ఎముకలు విరిగేంత నొప్పులు వస్తాయి. ఒక్కోసారి వాదిని బట్టి శరీరంలోపలి భాగాల్లో రక్తస్రావం జరిగే ప్రమాదం ఉంటుంది. ఒక్కోసారి ప్లేట్‌లెట్స్ తగ్గిపోయి పరిస్థితి విషమంగా మారుతుంది.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి. వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఎక్కువగా ఉంటుంది. వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలి. తాజా ఆహార పదార్థాలను తీసుకోవడం ఉత్తమం. కలుషిత ఆహారం, కలుషిత నీటికి దూరంగా ఉంటే వ్యాధులు సోకకుండా ఉండొచ్చు. జ్వరం, ఇతర అనారోగ్య సమస్యలు వస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి. కాచి చల్లార్చిన నీటిని తాగాలి. తాజా పండ్లు, పండ్ల రసాలు, కొబ్బరి నీళ్లు తీసుకోవాలి.

- డాక్టర్ కిరణ్మయి పగడాల, సీనియర్ ఫిజిషియన్, మెడికవర్ హాస్పిటల్స్

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి



అసోసియేషన్ సభ్యులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

హైదర్‌నగర్, జూన్ 30(ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ భాగ్యనగర్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు నూతనంగా ఎన్నికైన కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గం సోమవారం ఎమ్మెల్యే గాంధీని మర్యాదపూర్వకంగా కలిశారు. వారిని ఎమ్మెల్యే గాంధీ శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. కాలనీ అభివృద్ధికి అసోసియేషన్ సభ్యులు పనిచేయాలని సూచించారు. స్థానికులకు అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కృషిచేయాలన్నారు. ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో అసోసియేష్ అధ్యక్షుడు సైదేశ్వరరావు, ఉపాధ్యక్షులు చంద్రమౌళి, అంజన, శ్రీనివాసగౌడ్, సత్యనారాయణ, జనరల్ సెక్రటరీ రామలింగేశ్వరరావు, జాయింట్ సెక్రటరీలు అనిల్‌కుమార్, ఈశ్వర్, నిఖిల్, వెంకారెడ్డి, వినయ్ రాజా, ట్రెజరర్ రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

శేరిలింగంపల్లి డివిజన్‌లో సమస్యలు పరిష్కరించాలి



జలమండలి జనరల్ మేనేజర్‌కు వినతిపత్రం ఇస్తున్న కార్పొరేటర్

గచ్చిబౌలి, జూన్ 30(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో తాగునీటి, డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ జలమండలి జనరల్ మేనేజర్ కృష్ణకు ఫిర్యాదు చేశారు. ఈ సమస్యలతో పాపిరెడ్డికాలనీ, గోపీనగర్, బాపునగర్, ఆదర్శనగర్ తదితర ప్రాంతాల్లో డ్రైనేజీ సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆయన వినతిపత్రం అందజేశారు. అధికారులతో కలిసి సర్కిల్ పరిధిలో పర్యటించాలని కోరారు. బస్తీలు, కాలనీల్లో డ్రైనేజీ పొంగిపొర్లుతుందని, దోమలు వృద్ధి చెంది ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలవుతారన్నారు. స్పందించిన జనరల్ మేనేజర్ కృష్ణ త్వరలో అధికారులతో కలిసి డివిజన్ పరిధిలో పర్యటిస్తామని హమీ ఇచ్చారని రాగం నాగేందర్ యాదవ్ తెలిపారు.

అర్హులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

గచ్చిబౌలి, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లిలో నివసించే ఇళ్లు లేని పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, అర్హులైన పేదలకు రేషన్ కార్డులు ఇవ్వాలని ఎంసీపిఐ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం మండల పార్టీ నాయకులు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి నగరానికి వచ్చి శేరిలింగంపల్లి ప్రాంతంలో నివాసం ఉంటున్న అనేక మంది నిరుపేదలు కిరాయి ఇండ్లలో కాలం వెల్లదీస్తున్నారని వినతిపత్రంలో వివరించారు. ఎన్నికల ముందు నిరుపేదలకు ఇండ్లు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చారని, అయితే 18 నెలలు గడుస్తున్నా నేటికీ ఇండ్లు ఇవ్వలేదని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే పేదలకు ఇండ్లు ఇచ్చి ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హమీని నెరవేర్చాలని కోరారు. కార్యక్రమంలో మండల నాయకుడు దశరత్‌నాయక్, రమేశ్, పద్మ, స్రవంతి పాల్గొన్నారు.

ఎడారి దేశంలో జనసేన వీరమహిళ ఆపన్నహస్తం

- రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన హైదరాబాద్ యువతి
- మృత్యువు నుంచి బయటపడినా ఒంటరిగా మిగిలిన వైనం
- బాధితురాలికి అండగా విశాఖ మహిళ ఉష

(ఆంధ్రజ్యోతి గల్ఫ్ ప్రతినిధి): ఆమె ఓ తెలుగు నర్సు. సేవే పరమావధిగా గల్ఫ్‌లోని బిషా అనే ఎడారి ప్రాంతంలో వేలాది మంది రోగులకు సేవలందిస్తోంది. అలాంటి ఆమె కొంతకాలం క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడింది. ప్రమాదం నుంచి మృత్యుంజయరాలిగా బయటపడినా.. పరాయిగడ్డపై ఆత్మీయులు కొరవడి ఏకాకిగా మిగిలింది. ఆ సమయంలో రియాద్‌లో ఉంటున్న జనసేన పార్టీ విశాఖపట్నానికి చెందిన ఓ వీర మహిళ తానున్నానంటూ బాధితురాలికి ఆపన్న హస్తం అందించింది. సౌదీలో 2,200కిలో మీటర్ల దూరం ప్రయాణం చేసి ఆమెను సోమవారం స్వదేశానికి పంపించింది. వివరాలివీ.. సౌదీ అరేబియాలోని బిషా అనే ఎడారి ప్రాంతంలో ఓ ఆస్పత్రిలో నర్సుగా పని చేస్తున్న హైదరాబాద్‌కు చెందిన 34 ఏళ్ల గిరిజన యువతి ఒకరు కొద్ది కాలం క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. మృత్యువు నుంచి బయటపడినా మెదడు, వెన్నుపూస, కాళ్లు, చేతులకు అనేక శస్త్రచికిత్సలు జరిగాయి. మెరుగైన వైద్య సదుపాయం అందించినా.. ఆమె ఇంకా పూర్తిగా కోలుకోలేదు. మానసికంగా కుంగిపోయి కన్నీరు మున్నీరవుతోంది. ఈ నేపథ్యంలో ఆమె దయనీయ పరిసితి తెలుసుకుని రియాద్‌లో ఉంటున్న విశాఖపట్నానికి చెందిన చెందిన జనసేన పార్టీ వీరమహిళ, సామాజిక కార్యకర్త దుగ్గారపు ఉష చలించిపోయారు. ఓవైపు తనకు ఆరోగ్యం బాగోలేకపోగా, మరోవైపు పిల్లలకు పరీక్షలు ఉన్నప్పటికీ.. వారిని ఇంట్లో ఒంటరిగా విడిచిపెట్టి బాధితురాలి కోసం ఆమె ఉన్న ఆస్పత్రికి అతికష్టమ్మీద వెళ్లారు. రియాద్ నుంచి 800 కిలోమీటర్ల దూరంలోని బిషాకు లోకల్ ఫ్లైట్‌లో వెళ్లి, బాధితురాలిని మరో 700 కిలోమీటర్ల దూరంలోని జెద్దాకు ఫ్లైట్‌లో తరలించారు. అక్కడి నుంచి అంతర్జాతీయ విమానంలో ఇండియాకు బాధితురాలిని పంపించి, తిరిగి మరో 700 కిలో మీటర్లు ప్రయాణించి రియాద్ చేరుకున్నారు. సమయానికి విమానాలు అందుబాటులో లేకపోగా, నాలుగైదు రోజులు శ్రమపడి మొత్తంగా రెండువేల కిలోమీటర్లకు పైగా ఏడారిలో ప్రయాణించారు. పార్టీ అధినేత పవన్ కల్యాణ్ స్ఫూర్తితో సేవలో తనకు అలసట కనిపించదని ఉష ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. బాధితురాలు త్వరగా కోలుకోవాలని, అప్పుడే తనకు తృప్తి అన్నారు.



ఇంటింటి తనిఖీలు చేస్తున్న యాంటీలార్వల్ బృందం, డీసీ గంగాధర్

దోమల నివారణకు యాంటీ లార్వల్ ఆపరేషన్

హైదర్‌నగర్, జూన్ 30(ఆంధ్రజ్యోతి): వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని జీహెచ్‌ఎంసీ ఆదేశాలతో దోమల నివారణలో భాగంగా సోమవారం ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో డిప్యూటీ కమిషనర్ గంగాధర్ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి యాంటీ లార్వల్ ఆపరేషన్ బృందాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీసీ మాట్లాడుతూ.. ఇంటి పరిసరాల్లో ఎక్కువ రోజులు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. నీటి నిల్వలపై ఎప్పుడూ మూతలు పెట్టాలన్నారు. కార్యక్రమంలో ఎంటమాలజీ సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు.

శాంతి చర్చల కమిటీకి పార్టీలతో సంబంధం లేదు

హైదరాబాద్ సిటీ, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): నక్సలైట్లు తక్షణమే హింసను ఆపేసి లొంగిపోవాలంటూ నిజామాబాద్ సభలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మళ్లీ పాత పాటే పాడారని శాంతిచర్చల కమిటీ అధ్యక్షుడు జస్టిస్ చంద్రకుమార్ ఆక్షేపించారు. చర్చలు జరపాలని మావోయిస్టులు సూచిస్తున్నా ప్రభుత్వమే స్పందించడం లేదని విమర్శించారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ నక్సలైట్లతో ప్రభుత్వం చర్చలు జరపాలని సూచించారు. మావోయిస్టులు కాల్పుల విరమణను పాటిస్తామంటే హింసను వీడతామని చెప్పినట్లే కదా అన్నారు. చర్చలు లేకుండానే లొంగిపోవాలనే వైఖరిని మావోయిస్టు నాయకులు సమ్మతించలేదన్నారు. ఇప్పటికైనా మోదీ ప్రభుత్వం మానవత్వంతో ఆలోచించి మావోయిస్టు పార్టీతో చర్చల దిశగా అడుగులు వేయాలని డిమాండ్ చేశారు. శాంతి చర్చల కమిటీకి ఏ రాజకీయ పార్టీతోనూ సంబంధంలేదని స్పష్టం చేశారు. ఆదివాసీ ప్రాంతాలలో శాశ్వత శాంతి నెలకొనాలన్నదే ఉద్దేశమని తెలిపారు. భవిష్యత్తులో ప్రాణనష్టం తలెత్తకుండా ఉండడానికి శాంతి చర్చలమార్గమే ఏకైక పరిష్కారమని శాంతి చర్చల కమిటీ కార్యనిర్వాహకులు కందిమళ్ల ప్రతాపరెడ్డి, ప్రొఫెసర్ అన్వర్‌ఖాన్ సూచించారు.



పతకాలు సాధించిన క్రీడాకారులు

మాస్టర్ అథ్లెటిక్ అసోసియేషన్ పోటీల్లో సంగారెడ్డి క్రీడాకారుల సత్తా

ఖైల్‌కాలనీ, జూన్ 30(ఆంధ్రజ్యోతి): మేడ్చల్ మాస్టర్ అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెయింట్ మార్టిన్ ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహించిన ఓపెన్ మీట్‌లో సంగారెడ్డి జిల్లా క్రీడాకారులు సత్తాచాటారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొంటూ విజయాలను సాధిస్తున్న సంగారెడ్డి అథ్లెటిక్ క్రీడాకారులు మరోసారి తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఓపెన్‌మీట్‌లో 45 మంది మాస్టర్ అథ్లెటిక్ క్రీడాకారులు పాల్గొని 64 మెడల్స్ సాధించి ప్రతిభ చాటారు. క్రీడలకు వయసుతో సంబంధం లేదని నిరూపిస్తూ, సమిష్టిగా పోటీపడితే నిత్యం విజయాలు సాధిస్తారని నిరూపించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి, పతకాలను సాధించడం పట్ల సంగారెడ్డి మాస్టర్ అథ్లెటిక్ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులను అభినందించారు.



నవభారత్ నగర్ ప్రజలతో మాట్లాడుతున్న రవికుమార్‌యాదవ్

ప్రైవేట్ స్థలం అంటూ రోడ్డుపై బోర్డు

- ఆక్రమించిన వారిపై చర్యలకు స్థానికుల డిమాండ్

గచ్చిబౌలి, జూల్ 30(ఆంధ్ర జ్యోతి): మాదాపూర్ నవభారత్ నగర్ ప్రజలు గత 40 సంవత్సరాలుగా ఉపయోగిస్తున్న నవభారత్‌నగర్, కాకతీయహిల్స్ రోడ్డును రాత్రికి రాత్రి కొంతమంది ప్రైవేటు స్థలం అంటూ బోర్డులు ఏర్పాటు చేసి రేకులతో మూసివేయడం పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానికుల విజ్ఞప్తి మేరకు శేరిలింగంపల్లి బీజేపీ ఇన్‌చార్జి రవికుమార్ యాదవ్ ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి నవభారత్‌నగర్ కాలనీవాసులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటానని కాలనీవాసులకు ఆయన హమీ ఇచ్చారు. అవసరమైతే ఈ విషయంపై పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు. గతంలో ఉన్న రోడ్డును పునరుద్ధరించే వరకు కాలనీవాసులకు అండగా ఉంటామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో రాధాకృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

దక్షిణమధ్య రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్ ఉద్యోగ విరమణ



జీఎంకు జ్ఞాపికను బహూకరిస్తున్న దక్షిణమధ్యరైల్వే ఉన్నతాధికారులు

హైదరాబాద్ సిటీ, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌గా సుదీర్ఘకాలం పాటు పనిచేసిన అరుణ్ కుమార్‌జైన్ సోమవారం ఉద్యోగ విరమణ చేశారు. ఆయనకు ఉన్నతాధికారులు, ఉద్యోగులు ర్యాలీ నిర్వహించి ఘనంగా వీడ్కోలు పలికారు. 2022లో దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్‌గా అరుణ్ కుమార్ జైన్ బాధ్యతలు స్వీకరించారు. రైల్ నిలయంలో జరిగిన వీడ్కోలు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తన హయాంలో దక్షిణ మధ్య రైల్వే అనేక గొప్ప విజయాలు సాధించడానికి అవిశ్రాంతంగా కృషిచేసిన అధికారులు, ఉద్యోగులను ప్రశంసించారు. అంతకు ముందు మౌలాలిలోని ఆర్‌పీఎఫ్ శిక్షణ కేంద్రంలో ఆయనకు గౌరవ, కృతజ్ఞతా చిహ్నంగా ప్రత్యేక వీడ్కోలు పరేడ్ నిర్వహించారు. అరుణ్‌కుమార్ జైన్ స్థానంలో సౌత్‌కోస్టల్ రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మాథుర్‌కు ఇన్‌చార్జ్ జీఎంగా బుధవారం బాధ్యతలు స్వీకరించనున్నారని అధికారులు తెలిపారు.

దూలపల్లిలో అక్రమ షెడ్ల నిర్మాణాల కూల్చివేత



జేసీబీతో షెడ్లను కూల్చివేస్తున్న అధికారులు

పేట్ బషీరాబాద్, జూన్ 30 (ఆంధ్రజ్యోతి) : కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో అక్రమంగా వెలసిన నిర్మాణాలు, షెడ్లకు నోటీసులు అధికారులు అందజేసినా యజమానుల స్పందన లేకపోవడంతో సోమవారం టౌన్ ప్లానింగ్ అధికారులు వాటిని కూల్చివేశారు. మున్సిపాలిటీ పరిధి దూలపల్లిలోని సర్వే నెంబర్లు 135,134,164లలో వెలిసిన మూడు అక్రమ షెడ్లు, నూతనంగా నిర్మిస్తున్న నిర్మాణాలను టౌన్ ప్లానింగ్ అధికారి వాణి ఆధ్వర్యంలో జేసీబీతో నేలమట్టం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలు చేపట్టొద్దని, తప్పనిసరిగా అనుమతులు తీసుకునే నిర్మాణాలు చేపట్టాలని, అక్రమ నిర్మాణాలపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



అవార్డులతో కూచిపూడి కళాకారులు

కూచిపూడి కళాకారులకు సన్మానం

గాజులరామారం, జూన్ 30 (ఆంధ్రజ్యోతి) : మానవ జీవితంలో కలలు ప్రముఖ పాత్ర పోషిస్తాయని భారత్ ఆర్ట్స్ అకాడమీ ప్రతినిధి లలిత అన్నారు. 2023 డిసెంబర్ 20న గచ్చిబౌలిలో కూచిపూడి నాట్య ప్రదర్శనలో 4వేల మంది కళాకారులచే కూచిపూడి నాట్యం నిర్వహించి గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించారు. సోమవారం గాజులరామారం డివిజన్ ఉషోదయ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో కూచిపూడి నృత్య గురువు శ్వేత, గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు వారు ప్రదర్శనలో పాల్గొన్న కళాకారులకు అవార్డులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ప్రదర్శనలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన 9వ తరగతి విద్యార్థిని హర్షితను సన్మానించి మెమెంటోను అందజేశారు. కార్యక్రమంలో విజయ నాట్యనికేతన్ ప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ ఆవరణలో అధికారులు, సిబ్బందికి సీపీఆర్‌పై శిక్షణ

ఎమర్జెన్సీ రెస్పాన్స్‌లో పోలీసులకు శిక్షణ

జీడిమెట్ల, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): మనిషి ఆపదలో ఉన్నప్పుడు అత్యవసర పరిస్థితిలో ఏవిధంగా కాపాడుకోవాలనే అంశంపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్ అన్నారు. సోమవారం జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ ఆవరణలో రామ్‌రాజ్ ఆసుపత్రి సౌజన్యంతో ఇనిస్పెక్టర్ స్థాయి నుంచి హోంగార్డ్ స్థాయి వరకు అందరికీ ఎమర్జెన్సీ రెస్పాన్స్‌లో శిక్షణ ఇచ్చారు. ఏదైనా యాక్సిడెంట్ జరిగినప్పుడు అక్కడ స్పాట్‌లో వెళ్లిన పోలీస్ అధికారి ఏవిధంగా ప్రాథమిక చికిత్స చేయాలి, అతనికి రక్త స్రావం ఎక్కువగా జరగకుండా ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడి ఎలా ఆసుపత్రికి చేర్చాలి అనే అంశంపై వివరించారు. అదే విధంగా సీపీఆర్ ఏవిధంగా చేయాలనేది నేర్పించారు. కార్యక్రమంలో రామ్‌రాజ్ ఆసుపత్రికి చెందిన స్రవంతి, డాక్టర్ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు. ఫస్ట్ ఎయిడ్ కిట్లను అందించారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టినట్టు, డీసీపీ సురేష్‌కుమార్ ఆదేశాల మేరకు దీనిని చేపట్టినట్టు వివరించారు.

అనుమానాస్పద స్థితిలో పెయింటర్ మృతి

జీడిమెట్ల, జూన్30 (ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల పారిశ్రామిక వాడ ప్రాంతంలోని సుభాష్‌నగర్ పైప్‌లైన్ రోడ్డులో గల ఓ బస్సు బాడీ యూనిట్‌లో అనుమానాస్పద స్థితిలో పెయింటర్ మృతి చెందాడు. మృతుని బంధువులు మాత్రం కంపెనీ యాజమాన్యం నిర్లక్ష్యంతోనే మృతి చెందాడని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఉపేంద్రకుమార్(35) షాపూర్‌నగర్ ప్రాంతంలోని కళావతినగర్‌లో నివాసముంటూ పెయింటర్‌గా పనిచేస్తున్నాడు. ఆదివారం రాత్రి పైప్‌లైన్‌రోడ్డులోని అనిల్ అనే వ్యక్తి నిర్వహిస్తున్న పవన్ బాడీ బిల్డింగ్ కంపెనీలో బస్సులకు పెయింట్ వేయడానికి వెళ్లాడు. ట్రాలీపై నిలబడి పెయింట్ వేస్తుండగా ట్రాలీ పైనపడి అనిల్‌కు తీవ్రగాయాలుకావడంతో ఆసుపత్రికి తరలించగా మృతి చెందాడు. కంపెనీ యాజమాన్యం నిర్లక్ష్యంతోనే మృతి చెందాడని, యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. జీడిమెట్ల పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

గుర్తు తెలియని యువకుడి మృతదేహం లభ్యం

పేట్ బషీరాబాద్, జూన్ 30 (ఆంధ్రజ్యోతి) : అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతదేహం లభ్యమైన ఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం.. కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని నూజివీడు సీడ్స్ సమీపంలోని నిర్మానుష్య ప్రదేశంలో ఉన్న ఓ కుంట ఒడ్డున 25 నుంచి 35 ఏళ్ల వయసు గల మృతదేహం కుళ్లిన స్థితిలో ఉందని స్థానికులు 100 కు సమాచారం అందించారు. సీఐ విజయవర్ధన్, సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకుని వివరాలను సేకరించగా ఎలాంటి సమాచారం లభించలేదు.ఒంటిపై ఎలాంటి దుస్తులు లేకపోవడంతో వివాహేతర సంబంధం ఏమైనా ఉందా..? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తలపై బలమైన గాయం ఉండడంతో ఎవరో హత్య చేసి చెట్ల పొదల మధ్యలో పడేసి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. మృతదేహం కుళ్లిపోవడంతో 10 రోజుల క్రితం చనిపోయి ఉండవచ్చని భావిస్తున్నారు. ఈమేరకు కేసునమోదు చేసుకున్న పోలీసులు మృతదేహన్ని పోస్టుమార్టం కోసం గాంధీకి తరలించి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి వివరాల కోసం పోలీసులు ఆరా తీస్తున్నారు.

సుచిత్రలో సరిచేసిన సిగ్నల్ పోల్



పేట్ బషీరాబాద్, జూన్ 30 (ఆంధ్రజ్యోతి) : ప్రమాదకంగా ట్రాఫిక్ సిగ్నల్ పోల్ శీర్షికన 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. సుచిత్ర నుంచి కుత్బుల్లాపూర్ ప్రధాన రోడ్డుకు పక్కనే ఏర్పాటు చేసిన సిగ్నల్ పోల్‌ను ఆదివారం గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో పక్కకు ఒరిగిపోయింది. దీంతో ట్రాఫిక్ పోలీసులు సోమవారం సిగ్నల్‌పోల్‌కు మరమ్మతులు చేయించి సరిచేశారు.



ఐకాన్ అవార్డు

వీర్లపల్లి నివాసి డాక్టర్ పిల్లోడి లక్ష్మయ్యకు రవీంద్రభారతిలో రాష్ట్ర మంత్రి జూపల్లి క్రిష్ణారావు చేతుల మీదుగా 2025 సంవత్సరానికి గాను బహూకరించిన తెలంగాణ తల్లి ఐకాన్ అవార్డు -షాపూర్‌నగర్, ఆంధ్రజ్యోతి

ఖాళీ స్థలాలను కాపాడండి

- కబ్జాలపాలవుతున్న రాజీవ్‌గృహకల్ప ప్లాట్లు
- కాపాడలేకుంటే పేదలకు పంచండి
- లేకుంటే మేమే పంచుతాం
- మేడ్చల్ ప్రజావాణిలో సీపీఐ నాయకుడి వినతి



మేడ్చల్ ప్రజావాణిలో అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న పాలబిందెల శ్రీనివాస్ తదితరులు

నిజాంపేట్, జూన్ 30 (ఆంధ్రజ్యోతి) : రాజీవ్ గృహకల్పలో ఖాళీ స్థలాలను పేదలకు పంచాలని సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో ఆయన అదనపు కలెక్టర్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహకల్పలోని ఖాళీ స్థలంలో పేదలకు ప్లాట్లుగా చేసి ఇవ్వాలని, సాయంత్రమైతే ఆ స్థలంలో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. దాదాపు 50 ప్లాట్లను ఎవరికీ కేటాయించకుండా ఖాళీగా ఉండడం వల్ల కబ్జాదారులు ఆక్రమిస్తున్నారన్నారు. అధికారులు ఆ ప్లాట్లను కాపాడలేకుంటే సీపీఐ తరపున తాము పేదలకు పంచుతామని హెచ్చరించారు.

కమిషనర్ రాకుండా ప్రజావాణి ఏంటి?



నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో అధికారులకు ఫిర్యాదు చేస్తున్న ఆకుల సతీష్

నిజాంపేట్, జూన్ 30 (ఆంధ్రజ్యోతి) : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో నిర్వహిస్తున్న ప్రజావాణిలో గతంలో ఇచ్చిన ఫిర్యాదులపై ఇప్పటి వరకు స్పందించలేదని బీజేపీ నాయకుడు ఆకుల సతీష్ అన్నారు. కమిషనర్ రాకుండా అధికారులతో ప్రజావాణిని నిర్వహించడం ఏమిటని ప్రశ్నించారు. గతంలో చెరువులు, పార్కులు, రోడ్ల ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలపై ఆరు నెలలుగా పూర్తి ఆధారాలతో ఫిర్యాదులు చేస్తున్నా అధికారులు వారికి నామమాత్రపు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. వారికి మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు సహకరిస్తున్నారని, గతంలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు స్పందించడంలేదన్నారు. బాచుపల్లిలోని 12.22 ఎకరాల స్థలంలో 1988లో గ్రామ పంచాయతీ లేఅవుట్ ప్రకారం 5 పార్కులను చూపారని, ప్రస్తుతం రెండు ఔట్‌లెట్ లంటూ 2 పార్కులే చూపుతున్నారన్నారు. బై నెంబర్లతో పార్కు స్థలాలను రిజిస్ట్రేషన్ చేస్తున్నారని ఫిర్యాదు చేసినా చర్యలు లేవన్నారు. ఇప్పుడు స్పందించకుంటే కాలనీ వాసులతో కలిసి వచ్చే సోమవారం నిరసన చేపడుతామన్నారు.



గాజులరామారం ప్రజావాణిలో డీసీ నర్సింహ, అధికారులు

గాజులరామారం జంట సర్కిళ్లలో..

కుత్బుల్లాపూర్, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్లలో సోమవారం జరిగిన ప్రజావాణిలో ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో టౌన్‌ప్లానింగ్ విభాగానికి 4, ఇంజినీరింగ్ విభాగానికి 3, పన్నుల గురించి 2, పారిశుధ్య విభాగానికి ఒక దరఖాస్తు వచ్చినట్లు డీసీ నర్సింహ తెలిపారు. అదే విధంగా గాజులరామారం సర్కిల్ పరిధిలో టౌన్‌ప్లానింగ్ విభాగానికి 8, ఇంజినీరింగ్ విభాగానికి 5 ఫిర్యాదులు వచ్చినట్లు డీసీ మల్లారెడ్డి తెలిపారు.

జలమండలి జీఎంకి వినతిపత్రం

పేట్ బషీరాబాద్: కుత్బుల్లాపూర్ జలమండలి కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో పలువురు పలు సమస్యలపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భం గా కుత్బుల్లాపూర్‌లోని వీనస్ ఎన్‌క్లేవ్, లక్ష్మీనగర్ కాలనీ, సూరారంకాలనీ, ప్రశాంత్ కాలనీ, శ్రీనివాస్‌నగర్, భగత్‌సింగ్‌నగర్‌లలో ప్రెషర్, నూతన పైప్‌లైన్, మురుగునీటితో ఇబ్బందులు పడుతున్నామని ఆయా కాలనీల వాసులు జలమండలి జీఎం మాధవికి వినతిపత్రాన్ని అందజేశారు.

నీటిసమస్య పరిష్కరించండి



ఎమ్మెల్యేకు నీటిసమస్యను వివరిస్తున్న స్కందానగర్ వాసులు

షాపూర్‌నగర్, జూన్ 30(ఆంధ్రజ్యోతి): సూరారం డివిజన్ పరిధిలోని స్కందానగర్‌లో తాగునీటి ఎద్దడిని నివారించాలని డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్ అధికారులను కోరారు. సోమవారం ఆ కాలనీకి చెందిన వారు షాపూర్‌నగర్‌లోని భాస్కర్ కార్యాలయానికి చేరుకొని సమస్యను వివరించారు. దీనిపై ఆయన కాలనీలో తాగునీరు 12రోజులకు ఒక సారి వస్తుందని సమస్యను తక్షణమే పరిష్కరించాలని సూరారం జోన్ మేనేజర్ ఈశ్వరయ్యకు ఫోన్‌చేసి మాట్లాడారు. ఇదే సమస్యను స్థానిక బస్తీవాసులతో చింతల్‌లోని ఎమ్మెల్యే వివేకానంద్ కార్యాలయానికి వెళ్లి ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే జలమండలి అధికారులు మాధవి, రాజేష్, కిందిస్థాయి అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

ఎడారి దేశంలో జనసేన వీరమహిళ ఆపన్నహస్తం

- రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన హైదరాబాద్ యువతి
- మృత్యువు నుంచి బయటపడినా ఒంటరిగా మిగిలిన వైనం
- బాధితురాలికి అండగా విశాఖ మహిళ ఉష
- 2,200 కిలోమీటర్లు ప్రయాణించి ఇండియాకు పంపిన వైనం

(ఆంధ్రజ్యోతి గల్ఫ్ ప్రతినిధి)

ఆమె ఓ తెలుగు నర్సు. సేవే పరమావధిగా గల్ఫ్‌లోని బిషా అనే ఎడారి ప్రాంతంలో వేలాది మంది రోగులకు సేవలందిస్తోంది. అలాంటి ఆమె కొంత కాలం క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడింది. ప్రమాదం నుంచి మృత్యుంజయరాలిగా బయటపడినా.. పరాయిగడ్డపై ఆత్మీయులు కొరవడి ఏకాకిగా మిగిలింది. ఆ సమయంలో రియాద్‌లో ఉంటున్న జనసేన పార్టీ విశాఖపట్నానికి చెందిన ఓ వీర మహిళ తానున్నానంటూ బాధితురాలికి ఆపన్న హస్తం అందించింది. సౌదీలో 2,200 కిలో మీటర్ల దూరం ప్రయాణం చేసి ఆమెను సోమవారం స్వదేశానికి పంపించింది. వివరాలివీ.. సౌదీ అరేబియాలోని బిషా అనే ఎడారి ప్రాంతంలో ఓ ఆస్పత్రిలో నర్సుగా పని చేస్తున్న హైదరాబాద్‌కు చెందిన 34 ఏళ్ల గిరిజన యువతి ఒకరు కొద్ది కాలం క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. మృత్యువు నుంచి బయటపడినా మెదడు, వెన్నుపూస, కాళ్లు, చేతులకు అనేక శస్త్రచికిత్సలు జరిగాయి. మెరుగైన వైద్య సదుపాయం అందించినా.. ఆమె ఇంకా పూర్తిగా కోలుకోలేదు. మానసికంగా కుంగిపోయి కన్నీరు మున్నీరవుతోంది. ఈ నేపథ్యంలో ఆమె దయనీయ పరిసితి తెలుసుకుని రియాద్‌లో ఉంటున్న విశాఖపట్నానికి చెందిన చెందిన జనసేన పార్టీ వీరమహిళ, సామాజిక కార్యకర్త దుగ్గారపు ఉష చలించిపోయారు. ఓవైపు తనకు ఆరోగ్యం బాగోలేకపోగా, మరోవైపు పిల్లలకు పరీక్షలున్నా.. వారిని ఇంట్లో ఒంటరిగా విడిచిపెట్టి బాధితురాలి కోసం ఆమె ఉన్న ఆస్పత్రికి అతికష్టమ్మీద వెళ్లారు. రియాద్ నుంచి 800 కి.మీ దూరంలోని బిషాకు లోకల్ ఫ్లైట్‌లో వెళ్లి, బాధితురాలిని మరో 700 కి.మీ దూరంలోని జెదాకు ఫ్లైట్‌లో తరలించారు. అక్కడి నుంచి అంతర్జాతీయ విమానంలో ఇండియాకు బాధితురాలిని పంపించి, తిరిగి మరో 700 కి.మీ ప్రయాణించి రియాద్ చేరుకున్నారు. సమయానికి విమానాలు అందుబాటులో లేకపోగా, నాలుగైదు రోజులు శ్రమపడి మొత్తంగా రెండువేల కి.మీ పైగా ఏడారిలో ప్రయాణించారు. పార్టీ అధినేత పవన్ కల్యాణ్ స్ఫూర్తితో సేవలో తనకు అలసట కనిపించదని ఉష ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. బాధితురాలు త్వరగా కోలుకోవాలని, అప్పుడే తన శ్రమకు తగిన తృప్తి అని ఆమె చెప్పారు.

స్వేచ్ఛ కుటుంబ సభ్యులపై వేధింపులు ఆపాలి


- ఇబ్బందికరంగా కొన్ని మీడియా సంస్థల తీరు
- మీడియాతో కలెక్టివ్ ఆఫ్ విమెన్ జర్నలిస్ట్స్

పంజాగుట్ట, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): ఇటీవల మృతి చెందిన టీవీ యాంకర్ స్వేచ్ఛ కుటుంబ సభ్యులపై వేధింపులు ఆపాలని, దోషులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టివ్ ఆఫ్ ఉమెన్ జర్నలిస్ట్స్ డిమాండ్ చేశారు. స్వేచ్ఛ మైనర్ కుమార్తెను చూపించే వీడియోలు, థంబ్‌నెయిల్‌లను వెంటనే తొలగించాలని కోరారు. కేసు దర్యాప్తు చేసే పోలీస్ అధికారులే లీకేజీలు ఇస్తున్నారని, ప్రెస్‌మీట్ పెట్టి మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మహిళా జర్నలిస్టులు సి.వనజ, కట్ట కవిత, వై.కృష్ణజ్యోతి, సలీమా, రాజేశ్వరి, పద్మ, భూమిక సత్యవతి తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా మీడియా సంస్థల యాజమాన్యాలు, ఎడిటర్లకు రాసిన బహిరంగ లేఖను వారు విడుదల చేశారు. చట్టపరమైన అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోకుండా కొన్ని మీడియా సంస్థలు చేస్తున్న హడావిడిని యావత్ సమాజం ఈసడించుకుంటుందన్నారు. బాధలో ఉన్న స్వేచ్ఛ కుటుంబ సభ్యులను మరింతగా ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. ఈ విషయమై ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, ఎడిటర్స్‌గిల్డ్‌కు లేఖ రాస్తామన్నారు.

పూర్ణచందర్‌ను కస్టడీకి ఇవ్వాలని పోలీసుల పిటిషన్

చిక్కడపల్లి, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): యాంకర్ స్వేచ్ఛ ఆత్మహత్య కేసులో అరెస్ట్ అయిన నిందితుడు పూర్ణచందర్‌ను ఐదు రోజులు కస్టడీకి ఇవ్వాలంటూ చిక్కడపల్లి పోలీసులు న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు.

ఆర్యవైశ్యులు అభివృద్ధిని సాధించాలి : కాల్వ సుజాత



మాట్లాడుతున్న ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత

గాజులరామారం, జూన్ 30 (ఆంధ్రజ్యోతి) : ఆర్యవైశ్యులు సంఘటితంగా పనిచేసి అభివృద్ధిని సాధించాలని తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత అన్నారు. గాజులరామారంలోని ఆర్యవైశ్య నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వాస శ్రీనివాస్ గుప్త, ప్రధాన కార్యదర్శిగా ఇంద్రసేన గుప్త, కోశాధికారిగా సోమిశెట్టి పవన్‌కుమార్ గుప్తను ఎన్నుకున్నారు.

ఈ కార్యక్రమానికి మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షుడు రమేష్‌గుప్త, మాజీ అధ్యక్షుడు ప్రకాశ్‌గుప్త, మహాసభ రాష్ట్ర మాజీ అధ్యక్షులు నాగభూషణంగుప్త, దామెర్ల జగదీష్ గుప్త హాజరయ్యారు. ఈ సందర్భంగా సుజాత మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘంలో మహిళలకు మరింత ప్రాధాన్యతనిచ్చి సంఘం అభ్యున్నతిలో భాగస్వాములను చేయాలని పిలుపునిచ్చారు.

మంత్రి వాకిటి శ్రీహరికి శుభాకాంక్షలు

కుత్బుల్లాపూర్, జూన్ 30 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ రాష్ట్ర మంత్రిగా నియమితులైన వాకిటి శ్రీహరి ముదిరాజ్‌ను రాష్ట్ర ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి గుమ్ముల స్వామి ముదిరాజ్ ఆధ్వర్యంలో సంఘం సభ్యులు ఆయన ఛాంబర్‌లో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ముదిరాజ్‌లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరినట్లు సంఘం సభ్యులు తెలిపారు.



మంత్రి వాకిటి శ్రీహరికి శుభాకాంక్షలు తెలుపుతున్న ముదిరాజ్‌లు

సీఎం సహాయ నిధి ఎల్‌ఓసీ అందజేత

నిజాంపేట్, జూన్ 30 (ఆంధ్రజ్యోతి) : నిరుపేదల పెన్నిధి.. సీఎం సహాయ నిధి అని నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ అన్నారు. నిజాంపేటకు చెందిన అనిల్ కుమార్‌కు మంజూరైన రూ.43,500 సీఎం సహాయ నిధి ఎల్ఓసీని ఆయన సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి సీఎం సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. పేదలకు కార్పొరేట్ వైద్యం అందుతుందన్నారు.



విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న శ్రీశైలంగౌడ్


అన్ని రంగాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు: కూన

షాపూర్‌నగర్, జూన్ 30(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. సోమవారం షాపూర్‌నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గణేష్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థుల భవిష్యత్‌కు సహకరిస్తున్న గణేష్ అసోసియేషన్‌కి అభినందనలు తెలిపారు. షాపూర్‌నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శిథిలావస్థలో ఉన్న బిల్డింగ్ స్థానంలో ఎంఈఓ ఆఫీస్ కోసం మంజూరైన రూ.54లక్షలతో పాఠశాల భవనం పునర్నిర్మాణానికి కృషిచేస్తానన్నారు. కార్యక్రమంలో కూన రఘువేంద్రగౌడ్, బుచ్చిరెడ్డి, మండల విద్యాధికారి జెమిని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వసంతకుమారి, శ్రీహరి, యాదగిరి, శివక్రిష్ణ ప్రసాద్, కృష్ణారెడ్డి, సంజీవరెడ్డి, మాధవరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శాంతి చర్చల కమిటీకి పార్టీలతో సంబంధం లేదు

జస్టిస్ చంద్రకుమార్ ప్రకటన

హైదరాబాద్ సిటీ, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): నక్సలైట్లు తక్షణమే హింసను ఆపేసి లొంగిపోవాలంటూ నిజామాబాద్ సభలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మళ్లీ పాత పాటే పాడారని శాంతిచర్చల కమిటీ అధ్యక్షుడు జస్టిస్ చంద్రకుమార్ ఆక్షేపించారు. చర్చలు జరపాలని మావోయిస్టులు సూచిస్తున్నా ప్రభుత్వమే స్పందించడం లేదని విమర్శించారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ నక్సలైట్లతో ప్రభుత్వం చర్చలు జరపాలని సూచించారు. మావోయిస్టులు కాల్పుల విరమణను పాటిస్తామంటే హింసను వీడతామని చెప్పినట్లే కదా! అని తెలిపారు. చర్చలు లేకుండానే, లొంగిపోవాలనే ప్రభుత్వాల వైఖరిని మావోయిస్టు నాయకులు సమ్మతించలేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా మోదీ ప్రభుత్వం మానవత్వంతో ఆలోచించి మావోయిస్టు పార్టీతో చర్చల దిశగా అడుగులు వేయాలని డిమాండ్ చేశారు. నక్సలైట్లకు మద్దతు పలుకుతున్న వారు బాధిత కుటుంబాల పరిస్థితి గురించి కూడా ఆలోచించాలని అమిత్‌షా చేసిన హితవుపైనా చంద్రకుమార్ స్పందించారు. శాంతి చర్చల కమిటీకి ఏ రాజకీయ పార్టీతోనూ సంబంధంలేదని స్పష్టం చేశారు. ఆదివాసీ ప్రాంతాలలో శాశ్వత శాంతి నెలకొనాలన్నదే ఉద్దేశమని తెలిపారు. భవిష్యత్తులో ప్రాణనష్టం తలెత్తకుండా ఉండడానికి శాంతి చర్చలమార్గమే ఏకైక పరిష్కారమని శాంతి చర్చల కమిటీ కార్యనిర్వాహకులు కందిమళ్ల ప్రతాపరెడ్డి, ప్రొఫెసర్ అన్వర్‌ఖాన్ సూచించారు.



జీఎంకు జ్ఞాపికను బహూకరిస్తున్న దక్షిణమధ్యరైల్వే ఉన్నతాధికారులు

దక్షిణమధ్య రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్ ఉద్యోగ విరమణ

హైదరాబాద్ సిటీ, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌గా సుదీర్ఘకాలం పాటు పనిచేసిన అరుణ్ కుమార్‌జైన్ సోమవారం ఉద్యోగ విరమణ చేశారు. ఆయనకు ఉన్నతాధికారులు, ఉద్యోగులు ర్యాలీ నిర్వహించి ఘనంగా వీడ్కోలు పలికారు. 2022లో దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్‌గా అరుణ్ కుమార్ జైన్ బాధ్యతలు స్వీకరించారు. రైల్ నిలయంలో జరిగిన వీడ్కోలు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తన హయాంలో దక్షిణ మధ్య రైల్వే అనేక గొప్ప విజయాలు సాధించడానికి అవిశ్రాంతంగా కృషిచేసిన అధికారులు, ఉద్యోగులను ప్రశంసించారు. అంతకు ముందు మౌలాలిలోని ఆర్‌పీఎఫ్ శిక్షణ కేంద్రంలో ఆయనకు గౌరవ, కృతజ్ఞతా చిహ్నంగా ప్రత్యేక వీడ్కోలు పరేడ్ నిర్వహించారు. అరుణ్‌కుమార్ జైన్ స్థానంలో సౌత్‌కోస్టల్ రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మాథుర్‌కు ఇన్‌చార్జ్ జీఎంగా బుధవారం బాధ్యతలు స్వీకరించనున్నారని అధికారులు తెలిపారు.